
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

రంగారెడ్డి
3 జిల్లా వార్తలు
సోమవారం 6 మే 2024

విద్యుదాఘాతంతో రైతు మృతి



మొయినాబాద్, మే 5: కరెంట్ షాక్‌తో రైతు మృతిచెందిన సంఘటన మొయినాబాద్ మండలం కనకమామిడిలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన కంచె కృష్ణ(40) భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఆదివారం పొలం వద్ద నీళ్లు పెట్టేందుకు వెళ్లగా స్టార్టర్ వద్ద కరెంట్‌షాక్ కొట్టి పడిపోయాడు. కుటుంబీకులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నేతలు ప్రచార జోరును పెంచారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేసి తక్కుగూడ, శంషాబాద్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్నర్ మీటింగుల్లో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోనుందని ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల రద్దు అనే ప్రమాదం దేశ ప్రజల మెడపై వేలాడుతోందని, కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన అభ్యర్థించారు. సీఎం రోడ్ షోలకు భారీగా జనం తరలివచ్చారు.


శంషాబాద్ రోడ్ షోలో పాల్గొన్న జనం

అత్యధిక సీట్లు కాంగ్రెస్‌వే!

మహేశ్వరంలో ఐటీఐఆర్, కందుకూరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తాం

పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం ప్రభంజనం ఖాయం

- తుక్కుగూడ సాక్షిగా బీఆర్ఎస్, బీజేపీలను తుక్కుతుక్కు చేయాలి
- పరిశ్రమల స్థాపనతో లక్షలాది మందికి ఉపాధి ...
- రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే శంషాబాద్‌కు మెట్రో రైలు
- చేవెళ్లకు కొండా చేసిందేమీ లేదు
- కార్నర్ మీటింగుల్లో సీఎం రేవంత్‌రెడ్డి
- పలు ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- జన సంద్రమైన చౌరస్తాలు

మహేశ్వరం/ఇబ్రహీంపట్నం/కందుకూరు/ఆదిభట్ల/శంషాబాద్/శంషాబాద్ రూరల్/షాద్‌నగర్, మే 5 : ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు కట్టబెట్టాలని, మహేశ్వరం నియోజకవర్గంలో ఐటీఐఆర్‌ను తీసుకురావడంతో పాటు, కందుకూరులో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ఆదివారం రాత్రి తుక్కుగూడలో నిర్వహించిన రోడ్డు షో, కార్నర్ మీటింగుల్లో సీఎం ప్రసంగించారు. అంతేగాక ఎల్‌బీనగర్ నుంచి చంద్రాయన్‌గుట్ట-ఎయిర్‌పోర్టు మీదుగా కందుకూరు వరకు మెట్రోలైన్ ఏర్పాటు చేస్తామన్నారు. తుక్కుగూడ సాక్షిగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను తుక్కుతుక్కు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ఎన్నికల్లో వారి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కాకుండా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. ఆమె కాంగ్రెస్ నుంచి గెలిచి గత సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రి అయ్యారని, మరి ఎన్నికల్లో బీజేపీకి సహకరించడం కేసీఆర్‌ను మోసగించడం కాదా అని ప్రశ్నించారు. అనంతరం శంషాబాద్ రోడ్డు షోలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే శంషాబాద్ వరకు మెట్రోరైలు తీసుకొస్తామని అన్నారు. పరిశ్రమల స్థాపనతో లక్షలాది మందికి ఉపాధి అవకాశలు కల్పిస్తామని చెప్పారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమాత్రం పాటుపడలేదని విమర్శించారు. రోజుకు 12గంటలు మాత్రమే పనిచేస్తానని పలు ఇంటర్వ్యూల్లో ఆయనే చెప్పిన విషయాన్ని సీఎం రేవంత్ గుర్తు చేశారు. తనను కలవాలంటే అపాయింట్‌మెంట్ ఉంటేనే అనుమతిస్తానని కొండానే చెప్పారని, అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే ఇంక అభివృద్ధి ఏం చేస్తారని ప్రశ్నించారు. కొండా గతంలో ఎంపీగా ఉండి చేవెళ్లకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తప్పు చేశారని, నరేందర్‌ను గెలిపించి ఉంటే ప్రజలకు న్యాయం జరిగేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి తప్పు చేయొద్దని ప్రజలను కోరుతున్నారని అన్నారు.

బీజేపీ చెప్పేది ఒకటి చేసేదొకటి...



చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ చెప్పేది ఒకటి చేసేదొకటన్నారు. రాష్ట్రంలో రైతులకు తమ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. బీజేపీ ప్రభుత్వం వాటికి మీటర్లు పెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలకు రూ.5వందల కోట్ల నిధులతో అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బీజేపీకి ఓటేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లు పోతాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నల్లధనాన్ని పేదల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15లక్షల చొప్పున వేస్తానని మాట తప్పారన్నారు. ఆగస్టు 15లోపు ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ శాసనసభ నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. తుక్కుగూడ కేంద్రంగా ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసి తీరుతామన్నారు. రాముడు తమవాడే అని కొందరు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణానికి తాను పది లక్షలు విరాళం ఇచ్చానని చెప్పారు. కానీ విశ్వేశ్వర్‌రెడ్డి రుపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాముడు అందరివాడని, ఈ విషయాన్ని బీజేపీ గుర్తించాలన్నాడు. బీజేపీ హామీలన్నీ ఉత్తవే అన్నారు. తనను గెలిపిస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు సిద్ధం అన్నారు. అంతకు ముందు మహేశ్వరం మండలం నాగారం, అమీర్‌పేట, కొళ్లపడకల్, మహేశ్వరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాగారం, దుబ్బచర్ల, సర్దార్‌నగర్ గ్రామాల బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్‌రెడ్డి నిర్వహించిన ప్రచారంలో భారీగా జనం పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ టి.అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేఎల్లార్, తీగల కృష్ణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, చిగురింత పారిజాతనర్సింహారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, జి.జానకిరాం, సునీత, జి.శమంతప్రభాకర్‌రెడ్డి, యాదయ్య, కె.రఘుమారెడ్డి, ఇ.చిరంజీవిగౌడ్, బి.వెంకటరెడ్డి, కృష్ణానాయక్, ఈశ్వర్‌గౌడ్, ఇబ్రాయిల్, మద్ది కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నర్సిరెడ్డి, మల్లేష్, కె.వి.ఘ్నేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా శంషాబాద్ ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్, రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు. కౌన్సిలర్ అమృతారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.


తక్కుగూడ రోడ్ షోలో జన సందోహం

రోడ్ షోకు భారీగా తరలివచ్చిన జనం

సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షోకు వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నాయకులు ఉత్సాహంగా జనసమీకరణ చేశారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళా కార్యకర్తలు నృత్యాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలను గజామాలతో సత్కరించారు.



నిప్పులు కురిపిస్తున్న భానుడు

- కీసరలో అత్యధికంగా 45.2డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

రంగారెడ్డి అర్బన్, మే 5: భానుడు భగ్గుమంటున్నాడు. ఉమ్మడి జిల్లా ప్రజలపై నిప్పులు కురిపిస్తున్నాడు. ఓ వైపు భగభగలు.. మరో వైపు వడగాడ్పులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఆదివారం మేడ్చల్-మల్కాజిరి జిల్లా కీసరలో 45.2డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే వికారాబాద్ జిల్లా బంట్వారంలో 44.6 డిగ్రీలు నమోదైంది. కాగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరు మృగవని పార్కు సమీపంలో 44డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.


తమ్మలోనిగూడలో పిడుగుపడి కాలుతున్న తాటిచెట్టు

అకాల వర్షం.. చల్లబడ్డ వాతావరణం

ఆమనగల్లు/యాచారం, మే 5: ఆమనగల్లు, యాచారం మండలాల్లో ఆదివారం సల్పంగా వర్షం కురిసింది. గంటపాటు ఈదురు గాలులు వీచాయి. మండుతున్న ఎండలకు తాళలేకపోతున్న జనం ఈ కాస్త వర్షంతో ఉపశమనం పొందారు. యాచారం మండలం తమ్మలోనిగూడ శివారులో గల సెయింట్ స్టీఫెన్స్ పాఠశాల ఆవరణలో ఉన్న తాటిచెట్టుపై పిడుగు పడి చెట్టు కాలిపోయింది. ఆకాశ ఒకవైపు మేఘాలు కమ్ముకోగా మరోపక్క భగ్గుమంటున్న ఎండతో ఎర్రగా కనిపించింది.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి శశాంక

రంగారెడ్డి అర్బన్, మే 5 : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా సరూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శశాంక ఆదివారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతగా జరిగేలా చూడాలని, ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు హెల్ప్‌లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమసంఖ్య, పార్ట్ నంబర్‌ను చెక్‌చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అనవసర తప్పిదాలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు మే 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కందుకూరు/ఎఆర్వో సూరజ్‌కుమార్, సరూర్‌నగర్ తహసీల్దార్/ఏఈఆర్వో వేణుగోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

రంగారెడ్డి అర్బన్: పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గుర్రంగూడాలోని స్ఫూర్తి ఇంజినీరింగ్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక సందర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించి ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలా సిద్ధం చేయాలని, తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీ కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తప్పక పాటించాలన్నారు. ఈవీఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్ రోల్స్ సరిపడా ఉన్నాయా అని ఆరా తీశారు.


హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ప్రశాంతంగా 'నీట్'



ఆమనగల్లు, మే 5: దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశపరీక్షలో భాగంగా కడ్తాలలో ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై స్కూల్‌లో కేంద్రంలో పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 'నీట్'లో నారాయణపేట, మహబూబ్‌నగర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, జడ్చర్ల, వనపర్తి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 1,002మంది విద్యార్థులకు 972 మంది హాజరయ్యారని సెంటర్ అబ్జర్వర్ అజయ్‌కుమార్, సూపరింటెండెంట్ రంగారావు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5:20గంటల వరకు పరీక్ష కొనసాగింది. పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే విద్యార్థులు హాజయ్యారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష అనుమతి లేదన్న నిబంధనతో విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే కేంద్రానికి చేరుకున్నారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ తెలిపారు.



పోలీసు తనిఖీల్లో రూ.58.86 లక్షల స్వాధీనం

ఆదిభట్ల, మే 5: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చెక్‌పోస్టుల వద్ద చేపడుతున్న వాహన తనిఖీల్లో ఆదిభట్ల పోలీసులు ఆదివారం భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. బొంగ్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 12 సమీపంలో వండర్‌లా-బొంగ్లూరు ఏరో సిటీ వద్ద కారు(టీఎస్09 యూఈ2942)లో తరలిస్తున్న రూ.58,86,662 స్వాధీనం చేసుకున్నట్టు సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తున్న ములుగు జిల్లా సింగారం గ్రామానికి చెందిన శ్రీకాంత్(25)ను అదుపులోకి తీసుకొని అతడి నుంచి స్వాధీనం చేసుకున్న నగదును ఎన్నికల అధికారులకు అప్పగించామని, విచారణానంతరం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

కుటుంబానికి త్రుటిలో తప్పిన ముప్పు

- అదుపు తప్పి కారు బోల్తా
- కారులోని వారికి స్వల్ప గాయాలు
- దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం

కడ్తాల్, మే 5: కారు అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో ఓ కుటుంబానికి త్రుటిలో పెను ముప్పు తప్పింది. కారు మూడు పల్టీలు కొట్టినా అదృష్టవశాత్తు కారులోని వారంతా స్వల్ప గాయాలతో ప్రాణంతో బయటపడ్డారు. కడ్తాల సమీపంలోని ముచ్చర్ల గేటు వద్ద ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సీఐ వరప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... నల్గొండ జిల్లా హాలియా మండలం అనుములకు చెందిన సంపంగి రాంబాబు హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో నివాసం ఉంటున్నాడు. దైవదర్శనం కోసం కడ్తాల మండలం మైసిగండి మైసమ్మ ఆలయానికి కుటుంబ సభ్యులతో కలిసి కారులో వచ్చారు. దైవ దర్శనం అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో ముచ్చర్ల గేటు వద్ద కారు అదుపు తప్పిబోల్తా పడింది. ఈ ప్రమాదంలో రాంబాబు, ఆయన భార్య స్వల్పంగా గాయపడ్డారు. వారిని కందుకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పిల్లలకు ఏం కాలేదు. ఇంతపెద్ద ప్రమాదం జరిగినా కారులోని వారంతా స్వల్ప గాయాలతో బయటపడటం వారి అదృష్టమేనని స్థానికులు చర్చించుకున్నారు. కారు వేగంగా వెళ్లి రోడ్డు రెయిలింగ్‌ను ఢీకొని బోల్తాపడింది. ప్రమాద స్థలం భీతావహంగా మారింది.


బోల్తా పడ్డ కారు

జేపీ దర్గాకు భారీగా తగ్గిన భక్తుల రద్దీ

కొత్తూర్, మే 5: వారం రోజులుగా ప్రచండభానుడి ప్రతాపం తీవ్రరూపం దాలుస్తోంది. దాంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. రాష్ట్రంలో పేరుగాంచిన దర్గాగా గుర్తింపు ఉన్న, మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాకు భక్తుల తాకిడి భారీగా తగ్గిపోయింది. ప్రతీ ఆదివారం ఈ జేపీ దర్గాకు వేలాది మంది



భక్తులు వచ్చి దర్గాను దర్శించుకుంటారు. అయితే, ప్రచండభానుడి ప్రతాపంతో భక్తుల సంఖ్య చాలావరకు తగ్గిపోయింది.

కల్యాణం.. కమనీయం

- కనుల పండువగా శ్రీలక్ష్మీనృసింహుని కల్యాణం
- హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు
- ఉపముఖ్యమంత్రి సతీమణితో పాటు ప్రముఖులు హాజరు



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వామివారి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ

కీసర, మే 5 : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన చీర్యాల్ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయ షోడశ(16) వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడవరోజు స్వామివారి తిరుకల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నవకలశ అభిషేకం, నిత్య పూర్ణాహుతి, నివేదన, శాతుముఱై, మంగళాశాసనం, తీర్థప్రసాద వితరణ, సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, సుదర్శన యాగం వంటి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో యాదగిరిగుట్ట ప్రధాన అర్చకుడు శ్రీలక్ష్మీనృసింహ గాయత్రి వేద విద్యా పరిషత్ ఆచార్యత్వమున, ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో, భక్తజనసందోహం నడుమ స్వామివారి



కల్యాణమహోత్సవంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని



స్వామివారి కలాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంటనగరాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు స్వామివారి కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర భూమి, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ సతీమణి మనాలి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీరెడ్డిలతో పాటు పలువురు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. చైర్మన్ లక్ష్మీనారాయణ వారిని శాలువాతో సత్కరించా స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.

ప్రతీ ఒక్కరికి బీమా కల్పించడమే లక్ష్యం

- లియాఫీ ఆల్ ఇండియా సెక్రటరి జనరల్ ఎస్‌బి శ్రీనివాసచారి

షాద్‌నగర్‌అర్బన్, మే 5: భారత దేశంలోని ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, అందుకు అనుగుణంగా ఏజెంట్లు సంసిద్ధమై పనిచేయాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ ఎస్‌బి శ్రీనివాసచారి పిలుపునిచ్చారు. జీవిత బీమా షాద్‌నగర్ శాటిలైట్ ఆఫీస్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా స్థానిక బుగ్గారెడ్డి గార్డెన్‌లో ఆదివారం లియాఫీ డివిజన్ అధ్యక్షుడు సి. వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా కాట్న రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా దూసకంటి రాజుగౌడ్, కోశాధికారిగా మర్రి సాయిరెడ్డితో పాటు కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కె. సుదర్శనం, కోశాధికారి జి. శీనయ్య, బ్రాంచ్ మేనేజర్ మధుసుదన్‌రావు, లియాఫీ నాయకులు రంగరాములు, మలిపెద్ది శంకర్, కె. జయేందర్‌గౌడ్, నలినీకాంత్, ఎం. యాదవచారి, ఆర్. కృష్ణయ్య, బి. చంద్రశేఖర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌బీ శ్రీనివాసచారి

ఎక్కడ చూసినా లీకేజీలే

- వృథాగా పోతున్న తాగునీరు
- ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో తరచూ పగులుతున్న పైపులు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఘట్‌కేసర్, మే 5 : అసలే ఎండాకాలం.. తాగునీటికి తీవ్ర కటకట లీకేజీల పట్ల అధికారుల ఉదాసీనత ప్రజలకు శాపంగా మారింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల దాహార్తిని తీర్చాల్సిన తాగునీరు వృథాగా పోతున్నది. ఘట్‌కేసర్ మున్సిపలిటీ పరిధిలో ఎక్కడా ఎప్పుడు పైప్‌లైన్లు పగిలిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. పలుచోట్ల లీకేజీలు ఉన్నా మున్సిపల్ సిబ్బంది చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో ఎంతో విలువైన తాగునీరు నెలపావుతున్నది. ఘట్‌కేసర్‌లోని బాలాజీనగర్‌లో కరీంగూడ రోడ్డులో పైప్‌లైన్ పగిలి దాదాపు పావు కిలోమీటర్ దూరం వరకూ నీరు రోడ్డు పక్కన పారుతున్నది. అలాగే అంబేద్కర్‌నగర్‌లో ఎదులాబాద్ రోడ్డులో కొన్ని రోజులుగా పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్నది. ఇక్కడ నెలల తరబడి కనీస మరమ్మతులు లేక పైప్ పగిలిన చోట గడ్డి పెరిగింది. అలాగే స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద బోరు నుంచి నీరు బయటకు వస్తున్నది. ఇక్కడ సిబ్బంది లీకేజీ నివారణ కోసం ప్లాస్టిక్ కవర్‌ను కట్టి ఉంచారు. ఇలా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తాగునీటి సరఫరా అస్తవ్యస్థంగా మారింది. నేటికి పలు వార్డులకు మిషన్ భగీరథ తాగునీరు అందడంలేదని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేమిపట్టనట్లుగా వ్యవహరిస్తుండంతో సంవత్సరాల తరబడి ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతునే ఉన్నారు. మున్సిపాలిటీలో తాగునీటిని రోజువిడిచి రోజు అందిస్తున్నారు. ఎదోచోట పైప్‌లైన్ పగిలిందనో లేక పైనుండి నీటి సరఫరా అగిపోయిందని రోజుల తరబడి నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలనేకం ఉన్నాయి. దీనికి తోడు నిత్యం ఎదోచోట పైప్‌లైన్ పగిలి నీటి సరఫరాకు ఇబ్బందులు తప్పడం లేదు. మున్సిపాలిటీలో లీకేజీల మరమ్మతులకే సిబ్బంది అధిక సమయం కేటాయించినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు ప్రజాప్రనిధులు



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో పైప్‌పగిలి వృథాగా పోతున్న తాగునీరు



అంబేద్కర్‌నగర్‌లో బోర్ నుంచి లీక్ అవుతున్న నీరు, పైప్‌లైన్ పగిలిన చోట గడ్డిపెరిగిన దృశ్యం

తేరుకొని తాగునీటి లీకేజీలను అరికట్టి ప్రజలకు తాగునీటీ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

తాగునీటికి ఇబ్బందిగా ఉంది



తాగునీరు ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొన్నది. ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని 2వవార్డులో తమకు కొన్ని సంవత్సరాలుగా తాగునీరు సక్రమంగా రావడం లేదు, తాము బోర్‌నీటిపైనే ఆధారపడుతున్నాము. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

- వరికుప్పల మంజుల, గృహిణి, ఎన్‌ఎఫ్‌సీనగర్

ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యలు తలలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రధానంగా పైప్‌లైన్లు పగిలి నీరు వృథా కాకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతున్నాం. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం. నీటి వృథాపై సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- ఎండీ సాబేర్ అలీ, మున్సిపల్ కమిషనర్, ఘట్‌కేసర్

15 స్థానాల్లో బీజేపీ విజయం ఖాయం

- రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత
- ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే అధికార దుర్వినియోగం చేసిన ఘనచరిత్ర రేవంత్‌ది
- బీజేపీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

వికారాబాద్, మే 5 (ఆంధ్రజ్యోతి): దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో ప్రజలు మూడోసారి ప్రధానిగా మోదీనే కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీజేపీ 12 నుంచి 15 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని బీజేపీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్‌కు వచ్చిన ఆయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామి రాజ్యంగా నిలిపేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి దేశ ప్రజలందరూ ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక దేశంగా మోదీ నాయకత్వంలో మన దేశం ఎదుగుతోందన్నారు. అవినీతి రహిత, సుస్థిర పాలనను కోరుకుంటున్న ప్రజలు మరోసారి బీజేపీకే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారని, కేంద్రంలో మరోసారి మోదీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికి చాటుకునేందుకే విమర్శలు చేస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత తక్కువ కాలంలో వ్యతిరేకత ఎదుర్కొనలేదని, అయిదు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎంత వరకు ఆచరణ సాధ్యమనేది ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఫేక్ వీడియోతో కాంగ్రెస్ సోషల్ మీడియా చేస్తున్న విష ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దన్నారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే అధికార దుర్వినియోగం చేసిన ఘన చరిత్ర ఉందన్నారు.

అధికార పార్టీ అధికార బలంలో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్నదని, అలాంటి చర్యలకు పాల్పడితే వెంటనే ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేయాలని, లేదా తన దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు బీజేపీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఎవరూ వేలెత్తి చూపలేరని, కొండా ఏది చెప్పినా మోదీగ్యారెంటీగానే భావించవచ్చని చెప్పారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటే వేస్తే మోదీకి వేసినట్లేనని ప్రజలు భావించాలని, కొండాను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 11న వికారాబాద్‌లో జరగనున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ, చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. బీజేపీఅభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా వికారాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు అధికసంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.శివరాజ్, కొండా విశ్వజిత్, రాష్ట్రనాయకులు రాంచంద్రయ్య, నరేష్ మహరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కేపీ రాజు, విజయభాస్కర్‌రెడ్డి, పోకల సతీష్, బుస్సా శ్రీకాంత్, నరోత్తంరెడ్డి, అనిల్, శ్రీనివాస్ గౌడ్, యాస్కి శిరీష పాల్గొన్నారు.


రామాయణం వీధి నాటకంలో పాత్రధారులు

ఆకట్టుకున్న వీధి నాటకం

కొడంగల్ రూరల్, మే 5: కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహించిన సంపూర్ణ రామాయణం వీధినాటకం ఆకట్టుకుంది. నాటక ఉపాధ్యాయులు విజయ పంతులు, చిన్నరాములు పాత్రధారుల కు శిక్షణ ఇవ్వడంతో నాటకంలో పాత్రధారుల వేషధారణలతో సన్నివేషాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. నాటకంలో దశరథ మహారాజు, రామలక్ష్మణులు, సీత, రావణ బ్రహ్మ పాత్రధారులు ప్రదర్శనను అన్నారంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరై వీక్షించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తలకొండపల్లి, మే 5: మండల పరిధిలోని ఇస్రాయిపల్లికి చెందిన ఆయిల్ పెంటయ్యగౌడ్ అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం మృతదేహాన్ని మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేలు సమకూర్చగా స్థానిక నాయకులు అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు జంగయ్య, రాజు, కిరణ్, రవి, రాజు, అంతయ్య, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలి

▸ మాజీ మంత్రి సబితారెడ్డి

చేవెళ్ల, మే 5 : రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హమీలను విస్మరించిన అబద్దాల కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని మాజీ మంత్రి సబితారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తుచేసి బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేసేవిధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసిందన్నారు. దేవుడిపై ఓట్లువేసే నేతలను ప్రజలు నమ్మొద్దన్నారు. దేవుడి పేరు చెప్పుకొని ఓట్లు అడిగే బీజేపీని కూడా ప్రజలు ఓడించాలన్నారు. గ్రామాల్లో ఏం అభివృద్ధి చేశారని బీజేపీ నాయకులు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కౌకుంట్లలోని ఓటర్లు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేయాలని కోరారు. గ్రామంలో మిగిలిపోయిన పనులన్నీ చేస్తామని గ్రామస్తులకు సబితారెడ్డి భరోసా ఇచ్చారు. చేవెళ్ల ఇన్‌చార్జి రాంబాబు, డీసీఎమ్మెస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు ప్రభాకర్, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం : జడ్పీటీసీ

శంషాబాద్ రూరల్, మే 5 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని జడ్పీటీసీ నీరటి తన్వీరాజు అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, వైఎప్ ఎంపీపీ నీలంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ సతీష్, శ్రీకాంత్‌గౌడ్, తదితరులున్నారు.



చేవెళ్ల : కౌకుంట్లలో మాట్లాడుతున్న సబితారెడ్డి

కాసాని గెలుపు ఖాయం

కందుకూరు, మే 5 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని జిమ్మికులు చేసినా చేవెళ్ల నుంచి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపును ఆపలేరని ఏఎంసీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. కందుకూరు మండలంలోని కందుకూరు, తదితర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు వారి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆనంద్, ప్రకాశ్‌రెడ్డి, పాండు, తదితరులున్నారు.

'ప్రాణం పోయినా తాండూరును వదలను'

తాండూరు రూరల్ : ప్రాణం పోయినా తాండూరును వదలనని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి అధ్యక్షతన తాండూరు మండలం గౌతాపూర్, అల్లాపూర్, కోటబాస్పల్లి, మల్కాపూర్, జినుగుర్తి, ఉద్దండాపూర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను వెన్నుపోటు పొడిచిన నేతలు తాండూరు వదిలివెళ్లారని, దాంతో వారి అనుచరులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విమర్శించారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలని కోరారు. రాజప్పగౌడ్, మాధవరెడ్డి, శకుంతల, ఉమాశంకర్, గౌడి వెంకటేశం, తదితరులున్నారు.

'బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి'

కులకచర్ల/దోమ: బీఆర్‌ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. కాసానిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య గౌడ్, నాయకులు సారా శ్రీనివాస్, శ్రీశైలం, బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు. కర్షక లోకానికి కారు గెలుపు ఎంతో అవసరమని సర్పంచ్‌ల సంఘం దోమ మండల మాజీ అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బోయిని లక్ష్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని పలు వార్డుల్లో జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఖాజపాష, శేఖర్, రమేశ్, మైను, సాయిలు పాల్గొన్నారు.


తాండూరు మండలం గౌతాపూర్‌లో మాట్లాడుతున్న రోహిత్‌రెడ్డి


కులకచర్లలో ప్రచారంలో పాల్గొన్న మహేశ్‌రెడ్డి

ఆదరించండి.. మీకు అండగా నిలుస్తా

▸ బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్

మల్కాజిగిరి, మే 5: నేనేమీ మీకు కొత్త కాదు.. మీరు నాకు తెలియని వారు కాదు.. నా పనితనం నా శ్రమను మీరు చూశారు... ఎవరైతే ఎంపీ గా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారో ఆలోచించమని బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం ఆయన మల్కాజిగిరి సఫిల్‌గూడ పరిధిలోని జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యునిటీ నివాసితులతో మాట్లాడారు. తనకు మద్దతునిచ్చి ఎంపీగా గెలిపించాలని అభివృద్ధిలో మల్కాజిగిరిని అగ్రభాగాన నిలుపుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, ఉరపల్లి శ్రవణ్, డిఎస్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


జైన్స్ బాలాజీ గేటెడ్ కమ్యునిటీ నివాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఈటలను గెలిపించాలి

చంపాపేట, మే 5 . చంపాపేట డివిజన్‌లోని నేతాజీనగర్‌కాలనీ, బైరామల్‌గూడ ఓల్డ్ విలేజ్, సీతారాంనగర్ కాలనీలలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కోరారు.

బీజేపీని గెలిపించండి

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ప్రాంతంలో ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో కేఆర్, సీఆర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డి నగర్ ఫేజ్-1,2 వెంకన్న హిల్స్ ఫేజ్-1,2ల్లో ఈటలకు మద్దతుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి డివిజన్ నాయకులతో కలిసికరపత్రాలను పంపిణీ చేశారు. కొంపల్లి మున్సిపల్ పరిధి 13వ వార్డులోని ఉమామహేశ్వరి కాలనీలో మున్సిపల్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.


బాచుపల్లిలోప్రచారం చేస్తున్న కార్పొరేటర్ విజయలక్ష్మి


నేతాజీనగర్‌కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

బీజేపీ విశాల జనసభకు తరలిన నాయకులు

ఘట్‌కేసర్ రూరల్ : సికింద్రాబాద్ పేరేడ్ మైదానంలో ఆదివారం సాయంత్రం జరిగిన బీజేపీ విశాల జనసభకుఘట్‌కేసర్ మండలం నుంచి 20 ప్రత్యేక బస్సులలో వెయ్యి మంది కార్యకర్తలు సభకు తరలివెళ్లినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు తెలిపారు. కుమారస్వామి, శ్రీశైలం, కాలేరు రామోజీ, బట్టి శంకర్, రఘు, మల్లేష్, నరేష్ హరి పాల్గొన్నారు.


కొల్కూరి సత్యనారాయణను అభినందిస్తున్న గ్రామస్థులు

అంకిరెడ్డిపల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా సత్యనారాయణ

కీసర, మే 5: మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ పోచమ్మ, పలు గ్రామదేవతల ఆలయాల కమిటీ చైర్మన్‌గా కొల్కూరి సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం అంకిరెడ్డిపల్లిలోని శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ఆలయాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా కొల్కూరి సత్యనారాయణ, వైస్‌చైర్మన్లుగా దండు మధుసూధన్, చంచల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఇస్తారి శ్రీహరి, కోశాధికారిగా బాలబ్రహ్మంతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను గ్రామస్థులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

అట్టహాసంగా భద్రేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

తాండూరు, మే 5 : శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహోత్సవాలు కనుల పండగ కొనసాగుతున్నాయి. శనివారం అర్ధరాత్రి తర్వాత ప్రారంభమైన రథోత్సవం ఆదివారం తెల్లవారు జాము వరకు కొనసాగింది. రథానికి ప్రత్యేక పూజలు , పూర్ణాహుతితి, రథం చుట్టు స్వామి వారిని ఐదు ప్రదక్షిణలు చేయించిన తర్వాత స్వామి వారి రథంపైకి ఎక్కించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిలు రథానికి మహా మంగళారతి ఇచ్చి రథాన్ని లాగారు. బసన్న కట్ట వరకు రథోత్సవం సాగింది. కాగా గతేడాది మాదిరిగానే ఏడాది కూడా మహామంగళ హారతి ఇచ్చే సమయంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అనుచరులు, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అనుచరులు ఎవరికీ వారు తమ నేతల జిందాబాద్ అనడం గందరగోళ పరిస్థితికి దారి తీసింది. జాతరలో భాగంగా ఆదివారం తాండూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో పశు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దేశ నలుమూలల నుంచి ఎడ్లను ఈ జాతరలో ప్రదర్శించారు.


మహామంగళ హారతిని ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

▸ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

చేవెళ్ల, మే 5 : కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని, చేవెళ్లలో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి కోరారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి, మాజీ ఎంపీటీసీలు బుచ్చయ్య, వెంకటయ్య బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీటీసీల ఫోరం మల్కాపూర్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు రంజిత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు సాగుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేయాలన్నారు. పీసీబీ మెంబర్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు నరేందర్, నాయకులు తదితరులున్నారు.


చేవెళ్ల : రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

రంజిత్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

కందుకూరు : రంజిత్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేదని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. పీసీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిల ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోని బాచుపల్లి మాజీ ఉపసర్పంచ్, టి.ఆరోగ్యరెడ్డితో పాటు వంద మంది కార్యకర్తలు టీడీపీ, బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎస్.కృష్ణానాయక్, జగదీశ్వర్‌కురుమ, తదితరులున్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

షాబాద్ : కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. షాబాద్ మండలం నాగర్‌గూడలోని ఓ గార్డెన్‌లో మండల 54 బూత్ లెవల్ బీఎల్వోల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చింపుల సత్యనారాయణరెడ్డి, ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, శిక్షణ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

కులకచర్ల/పూడూరు/పెద్దేముల్/ : కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యపడుతుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. చౌడాపూర్ మండలం అడవి వెంకటాపూర్, లింగంపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీసీ సత్యమ్మ, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అశోక్, నాయకులున్నారు. పూడూరు మండల పరిధిలోని కేరెళ్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెంటయ్య మాట్లాడుతూ రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ రుక్కీబాయి ఆమె భర్త మాన్యనాయక్‌లు కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో వీరికి మంచి పేరు ఉంది. ఈమేరకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తాండూరు ఇన్‌చార్జి మహేష్, జడ్పీటీసీ ధారాసింగ్‌లతో కలిసి మన్‌సాన్‌పల్లికి చేరుకుని వారిని సంప్రదించి పార్టీలోకి ఆహ్వానించారు. ఎఫ్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు జితేందర్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయం

నవాబుపేట/బషీరాబాద్/మర్పల్లి : రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ నవాబుపేట మండలాధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. మండలంలోని మామిడిపల్లి, కేశవపల్లి, మూలమాడ, పులుమామిడి తదితర గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. మధుసూదన్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చిట్టి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బషీరాబాద్ మండలం పర్వత్‌పల్లిలో రంజిత్‌రెడ్డి గెలుపుకోసం స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.నర్సిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే నాయకుడు రంజిత్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రచారానికి వెళ్తుంటే ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వికారాబాద్ నియోజకవర్గంలో 20వేలకు పైగా.. మర్పల్లి మండలం నుంచి 10వేల మెజారిటీని అందిస్తామన్నారు. సీనియర్ నాయకులు సుభాష్‌యాదవ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ బస్తీల్లో సీతారెడ్డి ప్రచారం

సరూర్‌నగర్/ఎల్‌బీనగర్: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని 13, 30, 35వ డివిజన్ల పరిధిలోని ప్రశాంత్‌నగర్ ఫేజ్-1, మురళీకృష్ణానగర్, భాగ్యకళానగర్ తదితర బస్తీల్లో ఆదివారం ఎంపీటీసీ మాజీ సభ్యుడు యాదయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి పాల్గొని బస్తీల్లో ఓటర్లను కలిసి తన భర్తను గెలిపించాలని కోరారు. రంజిత్‌రెడ్డిని గెలిపించాలని బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ప్రచారం చేశారు. మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి 10వ డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ పవన్‌కుమార్‌తో కలిసి ప్రచారం చేశారు. పీసీసీ ప్రతినిధి భాస్కర్‌రెడ్డి ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో ప్రచారం చేశారు.

బతికున్నంత కాలం బీజేపీలోనే ఉంటా

● రాహుల్ గాంధీ నోరు తెరిస్తే బీజేపీ స్టార్ ప్రచారక్ అవుతారు ● తాండూరులో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

తాండూరు, మే 5 (ఆంధ్రజ్యోతి) 'నేను బతికున్నంత కాలం బీజేపీలోనే ఉంటా.. ప్రధాని మోదీ జపం చేస్తా..' అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తాండూరులో ఆదివారం బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాచౌక్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ నోరు తెరిస్తే బీజేపీకే లాభమని అన్నారు. ఆయన బీజేపీ స్టార్ ప్రచారక్ అవుతారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ ఇటలీ పారిపోతారని రాజాసింగ్ అన్నారు. హిందూ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ సర్వనాశనం చేసిందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి బంజారాహిల్స్‌లో హనుమాన్ ఆలయ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలు ఆంజనేయస్వామి సైనికులుగా పనిచేయాలని కోరారు. గతంలో ఓవైసీ కుటుంబాన్ని వైఎస్సార్ తర్వాత కేసీఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఓవైసీ సోదరులను జైల్లో పెట్టించిన ఘనత కిరణ్ కుమార్‌రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు ఒప్పందం ఉందని రాజాసింగ్ ఆరోపించారు. బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని వ్యాఖ్యానించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి కేవలం కొడంగల్ సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాగ్నా నదికి కొడంగల్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో తాను 3లక్షల మెజారిటీతో తన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బషీరాబాద్‌లో రైళ్లు ఆపిస్తానని, ఈఎస్ఐ ఆస్పత్రి, కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, నాయకులు బాలి శివకుమార్, అంతారం లలిత పాల్గొన్నారు.


తాండూరు: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న రాజాసింగ్

పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యం

మొయినాబాద్ రూరల్/చేవెళ్ల/కందుకూరు: పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డిరెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా చిలుకూరులో ప్రతీకాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, శ్రీరాములు ముదిరాజ్, విక్రంరెడ్డి, రమేష్ చారి పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అంతారం గ్రామంలో ఎంపీపీ మాల్గారి రమణారెడ్డి, పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, దేవుని శర్వలింగం, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, వైభవ్ రెడ్డి, శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి ఉన్నారు. అదేవిధంగా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో బీజేపీ మహేశ్వరం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్మటి లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మాదిగలకు మద్దతిచ్చిన బీజేపీని గెలిపిస్తాం: ఎమ్మార్పీఎస్

తాండూరు రూరల్/మర్పల్లి/యాలాల/పూడూరు: మాదిగలకు మద్దతుగా నిలిచిన బీజేపీని గెలిపిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మండలంలోని అంతారం, దస్తగిరిపేట్ గ్రామాల్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నర్సింహులు మాదిగ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మర్పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేశ్‌యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, జైపాల్‌యాదవ్, శ్రీకాంత్, రాజేశ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పరాణి, వికారాబాద్ మండల అధ్యక్షుడు మల్లేశం పాల్గొన్నారు. అదేవిధంగా యాలాల మండలంలోని గోరేపల్లి, ముకుందారెడ్డి, గోనూర్ గ్రామాల్లో ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, యాలాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మెట్టి సూర్య ప్రకాష్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కోకన్వీనర్ అజయ్ ప్రసాద్ మాదిగ, శ్రావణ్ మాదిగ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా పూడూరు మండలం గొంగుపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో బీజేపీ మండల కార్నర్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లేష్ పటేల్, రామ్ యాదవ్, అనిల్, వెంకటన్న, కృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణంలో వ్యాపార సంస్థలు, దుకాణాల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు విశ్వజిత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, పార్టీ నాయకులు ఉన్నారు. ఇదిలా ఉండగా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో కొత్తపల్లి ఎంపీటీసీ అంబికారాజు, మద్వాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదివారం బీజేపీలో చేరారు.


మొయినాబాద్ రూరల్: చిలుకూరులో ఇంటింటి ప్రచారం


గొంగుపల్లిలో కార్నర్ సమావేశానికి వెళుతున్న బీజేపీ నాయకులు


కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న ఆయన కుమారుడు విశ్వజిత్, పార్టీ నాయకులు



రామకృష్ణకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

ఆమనగల్లు, మే 5 : సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఇందిరా శోభన్, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు. పోలింగ్ బూత్‌లవారీగా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతం గురించి చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మిట్టపల్లి అంజయ్య, బీక్యానాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ చంద్రాయన్‌పల్లి తండాలో నాయకులు మల్లు రవిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కేశవులు, వస్పుల జంగయ్యలు తదితరులున్నారు.

కాంగ్రెస్ గూటికి తల్లోజు రామకృష్ణ

తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లోజు రామకృష్ణ కాంగ్రెస్ గూటికి చేరారు. రెండు రోజుల క్రితం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన రామకృష్ణ కసిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి



ప్రోత్సాహకం అందిస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, మే 5: అంతరించిపోతున్న గ్రామీణ కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రాచీన కళలు, కళారూపాలకు ప్రాణం పోయాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని వెల్జాలలో చెన్నకేశవ స్వామి నాటకం ప్రదర్శించిన కళాకారులను ఆదివారం ఆయన సత్కరించి అభినందించారు. ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేశారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా చైతన్య కార్యక్రమాల్లో కవులు, కళాకారుల పాత్ర కీలకమని, కళలకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో జీవం పోయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు కళాకారులకు చేయూతనందించి ప్రోత్సహించాలని శ్రీనివాస్ యాదవ్ కోరారు. కార్యక్రమంలో విష్ణు, సుల్తాన్, సతీష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యను గెలిపించుకుందాం



ఇబ్రహీంపట్నం : నర్సింహారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువకులు

ఇబ్రహీంపట్నం/యాచారం, మే 5: ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని బీజేపీ కార్యాలయంలో తులేకలాన్, ఉప్పరిగూడల నుంచి పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. అలాగే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్‌కు చెందిన 50మంది యువకులు బీజేపీలో చేరారు. బీజేపీ నాయకులు కొత్త అశోక్ గౌడ్, అంజయ్యయాదవ్, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ, వై.నారాయణయాదవ్, నల్లబోలు భోజిరెడ్డి, జక్క రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ తదితరులున్నారు. అదేవిధంగా బీజేపీని ఆదరించాలని బీజేపీ లీగల్‌సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం అన్నారు. యాచారం మండలం తక్కళ్లపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. బోడ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేవైఎం ఆధ్వర్యంలో 'యువ సమ్మేళనం'

ఆమనగల్లు, మే 5 : బీజేవైఎం ఆధ్వర్యంలో నేడు(సోమవారం) యువ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పద్మ అనిల్, రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్, జిల్లా ఉపాధ్యక్షుడు కండె సాయి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో మధ్యాహ్నం ఒంటి గంటకు నిర్వహించే కార్యక్రమానికి బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం యువసమ్మేళనం విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించారు.

వంద రోజుల్లో హామీల అమలు

మూడుచింతలపల్లి/శామీర్‌పేట/ఘట్‌కేసర్ రూరల్, మే 5: ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో అమలు చేస్తారని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లిలో ఆదివారం మండల అధ్యక్షుడు నర్సింహులుయాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షోలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ శరత్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. శామీర్‌పేట్ పరిధి అంతాయిపల్లిలో సునీతారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని ప్రతాప్‌సింగారంలో మాజీ ఎంపీటీసీ కందుల కుమార్ ఆధ్వర్యంలో ఎదులాబాద్ మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు తన అనుచరులతో ఆదివారం సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.



మాట్లాడుతున్న సునీతామహేందర్‌రెడ్డి

'పోస్టల్ బ్యాలెట్'ను వినియోగించుకోవాలి

● చేవెళ్ల ఆర్డీవో సాయిరాం

చేవెళ్ల, మే 5 : ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఓటింగ్ విధానంను ఆర్డీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాల్లో కలిపి మొత్తం పోస్టల్ బ్యాలెట్ 2353 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 538 ఓట్లు పోల్ అయ్యాయన్నారు. ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేసుకునేందుకు అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సకాలంలో వచ్చి ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుదర్శన్‌రెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సరళిని పరిశీలిస్తున్న చేవెళ్ల ఆర్డీవో సాయిరాం

బీజేపీతోనే సుస్థిర పాలన



చేగిరెడ్డి ఘణాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చౌదరిగూడ ,మే 5: కేంద్రంలో బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దఎల్కిచర్ల, చేగిరెడ్డి ఘణాపూర్ గ్రామాల్లో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ దేశంలో నరేంద్రమోదీ పాలన రావాలని కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా పేదలకు అందిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వు గుర్తుకు ఓటు వేసి అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కురుమయ్య, సురేష్, సాయిరాం, బాల్‌రాజ్, మల్లేష్, రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్తాచెదారం



హిమాయత్ నగర్ ప్రధాన రోడ్డు పక్కన చెత్త

మొయినాబాద్ రూరల్, మే 5 : మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ సిబ్బంది గ్రామంలో విధుల సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించలేకపోవడంతో చిలుకూరు బాలాజీ ఆలయానికి వచ్చే భక్తులతో పాటు హిమాయత్‌నగర్ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు, భక్తులు రోడ్డు పక్కనే చెత్త వేస్తుండడంతో ప్రయాణికులు, వాహనాదారులు, గ్రామస్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో సమస్యగా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అలాగే ద్వాక్రాభవనం ముందు కూడా కాలనీకి చెందిన వ్యక్తులే చెత్తను ఆరోపిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జడ్పీ సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను తరిమికొట్టాలి



కొత్తూర్ : మాట్లాడుతున్న వంశీచంద్, పక్కన ఎమ్మెల్యే వీర్లపల్లి, ప్రతాప్‌రెడ్డి

కొత్తూర్/నందిగామ, మే 5: బీఆర్‌ఎస్, బీజేపీలు మోసాల పార్టీలని, రాబోయే ఎన్నికల్లో వాటిని తరిమికొట్టాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి వంశీచంద్ రెడ్డి మాట్లాడారు. పదేళ్ల రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించిన బీఆర్‌ఎస్, బీజేపీలు సంక్షేమాన్ని విస్మరించి, ప్రజల సొమ్ము కూడగట్టుకున్నాయని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ విశాల శ్రవణ్, నాయకులు తదితరులున్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చేగూర్, నర్సప్పగూడ, అంతిరెడ్డి గూడ, నందిగామలో వంశీచంద్, ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ప్రచారం చేశారు. ఎంపీపీ ప్రియాంక శివశంకర్‌గౌడ్, నాయకులున్నారు.

వంశీచంద్ గెలుపే లక్ష్యంగా పని చేయండి

షాద్‌నగర్ అర్బన్/కొత్తూర్/కొందుర్గు/చౌదరిగూడ, మే 5: వంశీచంద్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం కాంసాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్యలు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ఖాజా ఇద్రీష్, తదితరులున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎస్‌బీ పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ కొత్తూర్ మండలం ఎస్‌బీ పల్లిలో వంశీచంద్ తరఫున ప్రచారం చేశారు. కాగా, పదేళ్ల దేశాన్ని పరిపాలించి, ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన మోదీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్ పిలుపునిచ్చారు. కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వలో వంశీచంద్‌రెడ్డి తరఫున ప్రచారం చేశారు. వంశీచంద్‌కు మద్దతుగా కొందుర్గు మండల కేంద్రంలోని 71, 72 బూత్‌లతో పాటు పర్వతాపూర్, శ్రీరంగాపూర్, చెర్కుపల్లి తదితర గ్రామాల్లో రామయ్యగౌడ్, కృష్ణయ్య, తదితరులు ప్రచారం చేశారు. జిల్లెడ్ చౌదరిగూడ మండలం వనంపల్లి, చేగిరెడ్డిఘణాపూర్, చెన్నారెడ్డిగూడలో సీపీఐ బుద్దుల జంగయ్య, వెంకటయ్య, కృష్ణయ్యలు ప్రచారం చేశారు. చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి, లచ్చంపేట్, చౌదరిగూడ, పద్మారం, ఎల్కగూడ, ఇంద్రనగర్, పెద్ద ఎల్కిచర్ల, జాకారం, కాస్లాబాద్‌లో మండలాధ్యక్షుడు రాజు, ఎంపీటీసీలు రజిత, సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, ఎజాజ్, నర్సింలు, అన్వర్ తదితరులు ప్రచారం చేశారు.

ఘనంగా సబితారెడ్డి జన్మదిన వేడుకలు



కౌకుంట్లలో కేక్ కట్ చేస్తున్న సబితారెడ్డి

చేవెళ్ల/కందుకూరు, మే 5 : గ్రామస్థులు, కార్యకర్తల అభిమానం వెల కట్టలేనిదని, జీవితాంతం రుణపడి ఉంటానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. సబితారెడ్డి మాట్లాడుతూ తనపై ఉన్న అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పూలబొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సబితారెడ్డి తనయుడు కౌశిక్‌రెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ కృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మండలాధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు మాల్లారెడ్డి, యాదగిరి, నర్సింలు, కృష్ణ, గోపాలకృష్ణ, ముకుందంగౌడ్, ఆంజనేయులుగౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలున్నారు. అదేవిధంగా మీర్కాన్‌పేట గ్రామస్తులతో పాటు ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు నగరంలోని శ్రీనగర్‌లో ఉన్న సబితాఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు చెప్పారు. సాయ మహేందర్‌రెడ్డి, తాళ్ల కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, మీర్కాన్‌పేట మాజీ సర్పంచ్ జ్యోతి చంద్రశేఖర్, ఎంపీటీసీ రాములు తదితరులున్నారు. కందుకూరు మండలంలోని పలు గ్రామాల్లో సబితాఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎంపీపీ



కందుకూరు : విజేతలకు నగదును అందిస్తున్న రేవంత్‌రెడ్డి

కొత్తూర్/కందుకూరు, మే 5: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని స్థానిక ఎంపీపీ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూర్‌లో నిర్వహించిన గూడూర్ క్రికెట్ లీగ్ విజేతలకు ఎంపీపీ బహుమతులు ప్రధానం చేశారు. విజేతగా గూడూరు జూనియర్ జట్టు, విన్నర్‌గా మక్తగూడ జట్లు నిలిచాయి. విజేతలకు రూ.10వేల నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్‌కు 5వేల నగదుతో పాటు ట్రోఫీని ఎంపీపీ అందజేశారు. క్రికెట్ టోర్నీకి సహాయసహకారాలు అందించిన ఎంపీపీని నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. మాజీ సర్పంచులు సత్తయ్య, ప్రభాకర్, కాట్న రాజు, మాజీ ఉపసర్పంచ్ దయానంద్‌గుప్త, నాయకులు పద్మారావు, దశరథ్, నర్సింహ్మారెడ్డి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఆగర్మియాగూడ మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి తెలిపారు. కందుకూరు మండల పరిధిలోని ఆగర్‌మీయాగూడలో ఐదు రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ సీజన్-7 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా విజేత జట్టు సీహెచ్ వినోషకు రూ.30 నగదుతోపాటు షీల్డ్ అందించారు. అలాగే రన్నర్ టీం ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డికి రూ.5వేల నగదుతోపాటు షీల్డ్‌ను బహూకరించారు. నాయకులు జంగారెడ్డి, గణేశ్, రవీందర్‌రెడ్డి, నీరటి పాండు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



కొత్తూర్ : ట్రోఫీ అందజేస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మొయినాబాద్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మొయినాబాద్/షాబాద్/కేశంపేట, మే 5 : 25 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఓ చోట కలిశారు. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లిలోని ఓ రిసార్టులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చేవెళ్ల మండలంలోని కందవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరంలో 10 తరగతి బ్యాచ్ విద్యార్థులు ఒకచోట చేరి తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా షాబాద్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 30 ఏళ్ల క్రితం పదో తరగతి చదువుకున్న విద్యార్థులు శ్రీమతి వెలగపూడి విమలావతి మెమోరియల్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల షాబాద్‌లో కలుసుకొని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్న తనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికీ మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్కచోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమానికి దక్షిణమధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, ప్రాంత పూర్వ విద్యార్థి పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు తదితరులున్నారు. కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో 1985-86లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకి పాఠాలు బోధించిన అప్పటి ఉపాధ్యాయుడు భీమయ్యని సన్మానించారు. పూర్వవిద్యార్థులు సుందరయ్య, ఆంజనేయులు, సురేందర్ రెడ్డి, నర్సింలు, అమరేందర్ రెడ్డి, శేఖర్, మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట : 1985-86 బ్యాచ్ విద్యార్థులు



షాబాద్ : గురువులతో పూర్వ విద్యార్థులు

సరూర్‌నగర్ స్టేడియంలో ఈవీఎంల కమిషనింగ్

ఎల్బీనగర్, మే 5 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల కమిషనింగ్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈవీఎంల కమిషనింగ్‌ను ఆదివారం మేడ్చెల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూంను కూడా ఆయన పరిశీలించారు. డీఆర్‌సీ కేంద్రం అయిన ఇండోర్ స్టేడియంలో ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన స్ట్రాంగ్ రూంను పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్‌సింగ్ పరిశీలించారు. వారి వెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ, నోడల్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

లోక్‌సభ ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులకు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సరూ ర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. కాగా, ఈ నెల 8 వరకు ఈ సెంటర్‌లో ఎన్నికల్లో పాల్గొనే ఎల్బీనగర్ సెగ్మెంట్ పరిధిలోని ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పంకజ ఈ సందర్భంగా తెలిపారు.

క్రైం కార్నర్

కారు-టెంపో ట్రావెలర్ ఢీ.. తప్పిన ఘోర ప్రమాదం



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

ఆమనగల్లు, మే 5 : పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఆదివారం కారు-టెంపో ట్రావెలర్ ఢీకొన్నాయి. కాగా, ఘోర ప్రమాదం తప్పింది. పండ్ల వ్యాపారి రామచంద్రమ్మ స్వల్పంగా గాయపడింది. స్థానికుల కథనం ప్రకారం.. ఆమనగల్లు పట్టణానికి చెందిన బికుమాండ్ల రామకృష్ణ షిఫ్ట్ కారు నడుపుకుంటూ గాంధీ చౌక్ నుంచి షాద్‌నగర్ రోడ్డు వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తున్న టెంపో ట్రావెలర్ రాజీవ్ గాంధీ చౌరస్తా మూలమలుపు వద్ద కారును ఢీకొంది. దాంతో కారు పక్కనే ఉన్న పండ్ల బండి వైపు దూసుకెళ్లింది. పండ్లు విక్రయిస్తున్న రామచంద్రమ్మ స్వల్పంగా గాయపడింది. ఆ సమయంలో అక్కడ చాలా మంది చిరువ్యాపారులు ఉన్నారు. అదృష్టవశాత్తు కారు ఆగిపోవడంతో ఘోర ప్రమాదం తప్పింది.

ఎండ వేడిమి.. పగిలిన కారు అద్దాలు

చేవెళ్ల, మే 5 : వేసవి ఎండలు రోజు రోజుకు మండిపోతుండటంతో ప్రజలు అల్లాడుతున్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలోని జాజుగుట్ట వాస్తవ్యులు అహ్మద్ తన షిఫ్ట్ కారును ఇంటి వద్ద ఎండలో పార్కు చేశాడు. అయితే, ఎండ వేడిమికి తట్టుకోలేక మధ్యాహ్న సమయంలో వెనుకల ఉన్న అద్దాలు పగిపోయాయి. కాగా, కారుకు ఎలాంటి ప్రమాదం జరగలేదని వాహన యజమాని తెలిపాడు.

రూ.3500 విలువైన మద్యం పట్టివేత

యాచారం, మే 5 : హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తాటిపర్తిలో శనివారం రాత్రి బెల్టు దుకాణంపై దాడి చేసి రూ.3500 విలువైన మద్యం పట్టుకున్నట్లు సీఐ ఎ.నర్సింహారావు తెలిపారు. బాలమణి తన ఇంట్లో బెల్టుదుకాణం నడుపుతున్నట్లు సమాచారమందడంతో దాడి చేసి మద్యం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

శంషాబాద్, మే 5 : మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రారెడ్డికాలనీలో అనుమానాస్పదంగా మృతిచెందిన వ్యక్తి మృతదేహాన్ని ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ ఎస్సై రామచంద్రయ్య తెలిపారు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా.. మృతుడి జేబులో ఆధార్ కార్డు ఉంది. అందులో రవికుమార్(48) హయత్‌నగర్ అని ఉంది. దాంతో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామచంద్రయ్య తెలిపారు.

భూ వివాదం కేసులో ముగ్గురి బైండోవర్

యాచారం, మే 5: భూ వివాదంలో పోలీసులు ముగ్గురిని బైండోవర్ చేశారు. యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాల్‌కు చెందిన ముగ్గురు మహిళలు.. లావణ్య, అలివేలు, మాధవిలను శనివారం సాయంత్రం బైండోవర్ చేసినట్లు ఎస్సై వెంకటనారాయణ ఆదివారం తెలిపారు.

అక్రమంగా మట్టి తరలింపు.. టిప్పర్, జేసీబీ సీజ్



స్వాధీనం చేసుకున్న టిప్పర్, జేసీబీ

కేశంపేట, మే 5: మండల పరిధిలోని వేముల గ్రామ శివారు చెరువులో నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్, జేసీబీలను సీజ్ చేసినట్లు కేశంపేట ఎస్సై లింగం తెలిపారు. వేముల గ్రామ శివారు చెరువులో నుంచి శనివారం రాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేయగా.. మట్టిని తరలిస్తున్న టిప్పర్, జేసీబీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

షాద్‌నగర్ రూరల్, మే 6: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నయీమ్ తెలిపారు. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎలికట్ట గ్రామానికి చెందిన కటికె నర్సింగ్ చికెన్ దుకాణం నిర్వహించేవాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆందోళనకు గురైన అతడు.. ఈ నెల 2న గుళికల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి : మంచిరెడ్డి



యాచారం : మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

యాచారం/ఇబ్రహీంపట్నం, మే 5 : ఎంపీగా క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని, తెలంగాణ సమాజం తలదించుకునేలా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లు పెంచలేదని, మారుమూల గ్రామాల ప్రగతిని విస్మరించిందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం రాత్రి యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. భువనగిరి ఎంపీగా క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వంగేటి లక్ష్మారెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, తదితరులున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్‌లు ఇబ్రహీంపట్నం మండ లం తులేకలాన్, ఎలిమినేడులో మల్లేష్‌కు మద్దతుగా ప్రచారం చేశారు.

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి

ఆమనగల్లు/కడ్తాల్, మే 5 : హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. దేశంలో బీజేపీ రాజకీయ లబ్ధికి మతాల మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌ను ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం ఆమనగల్లు మండలాధ్యక్షుడు దోనాదుల కుమార్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, జడ్పీటీసీ దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు అర్జున్‌రావు, నాయకులు జోగు వీరయ్య, రూపం వెంకట్‌రెడ్డి, లాయక్‌అలీ, లోకేశ్ నాయక్, సయ్యద్ ఖలీల్, మంగళపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలి

కేశంపేట/కొందుర్గు/కొత్తూర్/చౌదరిగూడ మే 5: మహబుబ్‌నగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని షాద్‌నగర్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి దూదిమెట్ల బాలరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, వేములనర్వ, సంగెంలో రోడ్‌షోలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, నాయకులున్నారు. శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని వైస్‌ఎంపీపీ రాజేష్ పటేల్ కొందుర్గు మండలం చిన్నఎల్కిచర్ల, చెక్కలోనిగూడెం, అయోధ్యపూర్ తండాలో ప్రచారం చేశారు. అల్లా తనను కరుణించి తిరిగి ఎంపీగా గెలిపించాలని మన్నె శ్రీనివాస్‌రెడ్డి వేడుకున్నాడు. కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ శివారులో గల హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రచారం చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులున్నారు. సీనియర్ నాయకులు మురళీయాదవ్ చౌదరిగూడ మండలం చేగిరెడ్డి ఘనాపూర్, ఎదిర, పీర్లాపూర్, గుంజల్‌పహాడ్, జాకారం, వాచ్యతండా, దర్యాతండా, గాలిగూడ, పెద్ద ఎల్కిచర్లలో శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. సయ్యద్ హఫీజ్, నాయకులున్నారు.